

డిసి చైర్మన్ బూరుగుపల్లికి పలువురి అభినందన

ఉండ్రాజవరం : పెరవలి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన బూరుగుపల్లి శ్రీనివాస్‌కు పలువురు అభినందనలు తెలిపారు. వేలివెన్ను పంచాయతీ, సచివాలయ సిబ్బంది ఆయనకు పుష్ప గుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాస్ నిడదవోలు మాజీ ఎంఎల్‌ఎ బూరుగుపల్లి శేషారావు సోదరుడు. ఈ కార్యక్రమంలో వేలివెన్ను పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి చోళ్ల రాజు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్స్, మహిళా పోలీసులు, ఎఎన్‌ఎంలు, వ్యవసాయ శాఖ సహాయకులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.


శ్రీనివాస్‌తో పంచాయతీ సిబ్బంది

ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం

- బహిరంగ సభలో సిపిఎం నాయకులు
- ముగిసిన సిపిఎం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మహాసభ
- కన్వీనర్‌గా కారెం వెంకటేశ్వరరావు ఎన్నిక

ప్రజాశక్తి - అమలాపురం

కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సిపిఎం నాయులకు పిలుపునిచ్చారు. డాక్టర్ బిఆర్.అంబేదర్క కోనసీమ జిల్లా అమలాపురం ప్రెస్‌క్లబ్‌లో రెండు రోజుల పాటు జరిగిని సిపిఎం జిల్లా మహాసభ బుధవారంతో ముగిసింది. అనంతరం ప్రెస్‌క్లబ్ నుంచి ప్రదర్శన జరిగింది. తరువాత అమలాపురం గడియారస్తంభం సెంటర్‌లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆంధ్ర మాల్యాద్రి అధ్యక్షతన బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సుబ్బరావమ్మ మాట్లాడారు. దళితులు, గిరిజనులు, మైనార్టీలు, మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత హిందుత్వం పేరుతో మతఘర్షణలు పెరిగాయన్నారు. మనువాదాన్ని ప్రోత్సహిస్తూ దళితులు, బహుజనులపై దాడులకు పాల్పడుతుందన్నారు. స్వాతంత్య్రం వచ్చి 77 ఏళ్ల అయినా నేటికీ కులవివక్ష కొనసాగుతుందన్నారు. దళితులకు, గిరిజనులకు రక్షణగా ఉన్న ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టాన్ని బిజెపి సర్కారు నీరు గార్చిందన్నారు. ఆంధ్ర మాల్యాద్రి మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అవహేళనగా మాట్లాడటం దుర్మార్గమన్నారు. ఎన్నికల ముందు అంబేద్కర్ పేరుతో జపం చేసి అధికారంలోకి వచ్చాక ఆయన పేరు ఎత్తకూడదని చెప్పడం సిగ్గు చేటన్నారు. బిజెపి భారత రాజ్యాంగాన్ని నాశనం చేస్తుందన్నారు. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. పిడిఎఫ్ ఎంఎల్‌ఎ ఐవి మాట్లాడుతూ కౌలు రైతులందరికీ కౌలుదారు కార్డులు ఇవ్వాలన్నారు. వారికి రుణాలు మంజూరు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలులో నిబంధనలను సడలించాలన్నారు. సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కోనసీమలో రోడ్లు, కాలువగట్లకు ఇరువైపులా ఉన్న కొబ్బరి చెట్లను భూస్వాముల నుంచి స్వాధీనం చేసుకుని దళితులు, పేదలకు అందివ్వాలన్నారు. లేకుంటే సిపిఎం ఆధ్వర్యంలోనే స్వాధీనం చేసుకుంటామన్నారు. టిడ్కో లబ్ధిదారుల బ్యాంకు రుణాలను రద్దు చేయాలన్నారు.



ప్రదర్శనలో పాల్గొన్న సిపిఎం నాయకులు


సభలో మాట్లాడుతున్న మాల్యాద్రి, పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐవి

తొమ్మిది మందితో నూతన కన్వీనింగ్ కమిటీ ఎన్నిక


కారెం వెంకటేశ్వరరావు
సిపిఎం జిల్లా కన్వీనర్

అమాలపురం ప్రెస్‌క్లబ్ పచ్చిమాల వసంతరావు నగర్‌లో జరిగిన సిపిఎం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మహాసభ బుధవారంతో ముగిసింది. నూతన కన్వీనింగ్ కమిటీ ఎన్నిక జరిగింది. సిపిఎం జిల్లా కన్వీనర్‌గా కారెం వెంకటేశ్వరరావు తిరిగి రెండోసారి ఎన్నికయ్యారు. కన్వీనింగ్ కమిటీ సభ్యులుగా కె.కృష్ణవేణి, డాక్టర్ చల్లా రవికమార్, డివి.రావు, గుదే దుర్గాప్రసాద్, నూకల బలరాం, టి.నాగవరలక్ష్మి, ఎస్.జోగేష్, డిఎ.లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మహాసభలో పలు తీర్మానాలను ఆమోదించారు.


జి.దుర్గాప్రసాద్


ఎన్.బలరాం


కె.కృష్ణవేణి


సిహెచ్.రవికుమార్


నాగవరలక్ష్మి


డివి.రావు

తీర్మానాలు ఇవీ...

- శ్రామిక మహిళలకు కనీస వేతనాలు చెల్లించాలి,
  ఉద్యోగ భద్రత కల్పించాలి
- కౌలు రైతులందరికీ కౌలుదారు కార్డులు అందించాలి. అన్ని వ్యవసాయ ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలి..
- దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలు, మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలను అరికట్టాలి
- కరెంట్ ఛార్జీలను వెంటనే తగ్గించాలి. స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలి.
- కొబ్బరి ఒలుపు, దింపు ఇతర అనుబంధ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న జెసి చిన్నరాముడు

రెడ్ క్రాస్ బలోపేతానికి కృషి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రెడ్‌క్రాస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జెసి ఎస్.చిన్నరాము సూచించారు. బుధవారం కలెక్టరేట్ పిజిఆర్‌ఎస్ సమావేశ మందిరంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు కోసం సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొత్తగా తూర్పు గోదావరి జిల్లా ఏర్పాటు అయిన తరువాత సభ్యుల నమోదు, సంస్థలు నమోదులో కొంత వెనుకబాటు ఉందన్నారు. సభ్యత్వ విషయంలో అవగాహనా లేకపోవడం దీనికి ఒక కారణం అన్నారు. జెఆర్‌సి, వైఆర్‌సి రెడ్ క్రాస్ సొసైటీల్లో శాశ్వత సభ్యత్వం కోసం చిన్న మొత్తంలో రుసుము చెల్లించి సభ్యులుగా డిగ్రీ, ఇంటర్ కాలేజీలు, ఇంజనీరింగ్ కళాశాలలు సభ్యత్వం పొంది, జిల్లా యూనిట్‌ను బలోపేతం చేయాలన్నారు. వివిధ సంస్థలకు మండల స్థాయిలో లక్ష్యాలను నిర్దేశించాలన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ తూర్పు గోదావరి జిల్లా యూనిట్ ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేపట్టడం కోసం ఆర్థికంగా సాయం అందించాలన్నారు. సిఎస్‌ఆర్ కార్యకలాపాలు కింద నిధులను సమీకరించడంలో జిల్లా యంత్రాంగం తోడ్పాటు అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పాఠశాల విద్యాధికారి కె.వాసుదేవరావు, జిల్లా ప్రణాళిక అధికారి ఎల్.అప్పల కొండ, రెడ్ క్రాస్ జిల్లా యూనిట్ ప్రతిపాదిత అధ్యక్షురాలు జక్కంపూడి విజయలక్ష్మి, వైస్ చైర్మన్ దాల్ సింగ్, ట్రెజరర్ సునీల్, సభ్యులు పాల్గొన్నారు.

ఎస్‌ఎస్‌సి స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

యుటిఎఫ్ ముద్రించిన పదోతరగతి స్టడీ మెటీరియల్‌ను కలెక్టర్ పి ప్రశాంతి మంగళవారం రాత్రి కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు రావడానికి ఉపాధ్యాయులంతా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, ఎ.షరీఫ్, రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణమారి పాల్గొని మాట్లాడారు. ఇంగ్లీషు, తెలుగు మీడియంలో నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందంతో ఈ స్టడీ మెటీరియల్‌ను రూపొందించామన్నారు. స్లో లెర్నర్స్‌కు ఇది చాలా బాగా ఉపయోగపడుతుందన్నారు. ఏటా యుటిఎఫ్ ముద్రిస్తున్న ఈ పుస్తకాలకు విద్యార్థుల నుంచి మంచి స్పందన, ఆదరణ లభిస్తుందన్నారు. దాతల ద్వారా ఈ స్టడీ మెటీరియల్‌ను పేద విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు సిహెచ్.దయానిధి, చిలుకూరి శ్రీనివాసరావు, ఎన్.రవిబాబు, ప్రకాష్‌రావు, ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


మెటీరియల్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ప్రశాంతి



బాలింతలకు ఆకుకూరల పంపిణీ

ప్రజాశక్తి -దేవరపల్లి

గౌరీపట్నం గ్రామంలోని పోషణ వాటికిలో పండించిన ఆకుకూరలను బుధవారం గోపాలపురం ప్రాజెక్ట్ సిడిపిఒ నాగలక్ష్మి, గౌరీపట్నం పిహెచ్‌సి డాక్టర్ సతీష్ ఆధ్వర్యంలో ఆయా సెంటర్ల పరిధిలోని గర్భిణులకు, బాలింతలకు అందించారు. ఈ సందర్భంగా సిడిపిఒ నాగలక్ష్మి మాట్లాడుతూ సేంద్రియ పద్ధతుల్లో పండించిన ఆకుకూరలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.శశికళ, గోపాలపురం డివిజన్ ఎంటిఎస్ శ్రీనివాసరావు, అంగన్‌వాడీ టీచర్లు సునీత, కుమారి, సులోచన, కాంచన, భారతి, అచ్చయమ్మ పాల్గొన్నారు

అగ్ని ప్రమాద బాధితులకు చేయూత

ప్రజాశక్తి - తాళ్లపూడి

ఇటీవల అగ్నిప్రమాదానికి గురై సర్వస్వం కోల్పోయిన మండలంలోని గజ్జరం గ్రామానికి చెందిన వేములూరి భాగ్యం కుటుంబానికి దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ బుధవారం రూ.7వేల విలువ చేసే ఫ్యాను, మంచం, పరుపు తదితర గృహోపకరణాలను అందించింది. ఈ సందర్భంగా దాతలకు బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో సోషల్ సర్వీస్ ప్రతినిధులు డి.రాజేష్, పి.నాగరాజు, ఎ.రాజు, టి.రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - తాళ్లపూడి

సుస్థిర గ్రామాభివృద్ధి ప్రణాళికా లక్ష్యాలను సిద్ధం చేసుకోవాలని ఎంపిడిఒ రమణ అన్నారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ ఆధ్వర్యంలో మండల, గ్రామ స్థాయి అధికారులకు జరుగుతున్న రెండో బ్యాచ్ శిక్షణా తరగతులు బుధవారంతో ముగిశాయి. ఎంపిడిఒ కార్యాలయంలో జరిగిన రెండు రోజుల శిక్షణా తరగతుల్లో ఇఒపిఆర్‌డి వీరన్న, ఎపిఎం మంగాయమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ భాగ్యకుమారి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉండ్రాజవరం : జాతీయ అవార్డు సాధన దిశగా గ్రామ పంచాయతీకి చెందిన అన్ని స్థాయిల సిబ్బంది, మండల స్థాయి అధికారుల సమన్వయంతో పనిచేయాలని ఎపిఎస్‌ఐఆర్‌డి డిప్యూటీ డైరెక్టర్ జి.వి.రమణ సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో రెండవ బ్యాచ్ శిక్షణా తరగతులు ముగింపు సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి గ్రామపంచాయతీ 2025 -26 ప్రణాళికను సిద్ధం చేసుకుని, నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునే దిశగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వివివిఎస్.రామారావు, ఇఒపిఆర్‌డి కె.ఆంజనేయశర్మ, సిహెచ్‌ఒ ఎం.సుబ్రహ్మణ్యం, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ ఆర్.దుర్గాభవాని, హౌసింగ్ ఎఇ బి.ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

చాగల్లు : చాగల్లు మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరలో సర్పంచులు, వివిధ శాఖ సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణ బుధవారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి ఎంపిడి ఆర్.శ్రీదేవి అధ్యక్షత వహించారు. స్టేట్ ట్రైనింగ్ సెల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణ హాజరై మాట్లాడారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ శుభాకర్, ఎపిఎం ఇ.శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ కె.తిలక్, ఎంపిహెచ్‌ఒ శాస్త్రి, విఆర్‌ఒలు తదితరులు పాల్గొన్నారు.


తాళ్లపూడి శిక్షణ తరగతుల్లో పాల్గొన్న సర్పంచులు, సిబ్బంది

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి


ప్రజాశక్తి - కడియం

మహిళలు వంటింటికే పరిమితం కాకుండా సాంకేతిక పరిజ్ఞానంతో ఆర్థిక అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని, పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయని డిఆర్‌డిఎ పీడీ ఎన్‌విఎస్‌ఎస్‌ఎన్.మూర్తి, కడియం ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్ అన్నారు. స్థానిక మండల పరిషత్ ఆవరణలోని వెలుగు కార్యాలయంలో రాజమహేంద్రవరం యూనియన్ బ్యాంక్, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు కొవ్వొత్తుల తయారీలో ఇస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని వారు బుధవారం పరిశీలించారు. కొవ్వొత్తుల తయారీలో మెలకువలను వివరించేందుకు కడప నుంచి శిక్షకురాలు ఖాదిర్‌బీని తీసుకొచ్చి శిక్షణ ఇస్తున్నారు. కొవ్వొత్తులు వెలుగుతో పాటు వెలుగుతున్నంతసేపు సువాసనలను వెదజల్లే విధంగా తయారు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఎ పీడీ, ఎంపిపి మాట్లాడారు. మహిళల అభివృద్ధికి రాజమహేంద్రవరం యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే వీరి సౌజన్యంలో కడియం మండలంలో ఉత్పత్తి అయ్యే మిగులు పుష్పాలతో సువాసనలు వెదజల్లే అగరబత్తి తయారీపై పలువురు మహిళలకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. వారికి రూ.3లక్షలతో యంత్ర సామగ్రి, పెట్టుబడికి నగదు సమకూర్చేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.శ్రీనివాసు, హార్టికల్చర్ హెచ్‌ఒ డి.సుధీర్ కుమార్, వెలుగు ఇన్‌ఛార్జి ఎపిఎం ఎం.నాగభూషణం, సిసిలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి ప్రసాద్

కార్టూ'నిజం'



197 మంది ఇంటర్న్‌షిప్‌నకు ఎంపిక

ప్రజాశక్తి - రాజానగరం

గోదావరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఆఖరి సంవత్సరం చదువుతున్న 197 మంది విద్యార్థులు ప్రముఖ ఆటోమోటివ్ తయారీదారులైన లూకాస్ టివిఎస్‌లో ఇంటర్న్‌షిప్‌నకు ఎంపికయ్యారని గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ యు.చంద్రశేఖర్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను అభినందించి నియామక పత్రాలను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఉపకులపతి మాట్లాడుతూ వాస్తవ ప్రపంచ సమస్యలకు సైద్ధాంతిక భావనలను వర్తింపజేయడానికి వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఈ ఇంటర్న్‌షిప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ పిఎంఎంఎస్.శర్మ మాట్లాడుతూ గైట్‌లోని మెకానికల్, ఇఇఇ, ఇసిఇ, ఎఎంఇ విభాగాల్లో ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 321 మంది ఇంటర్వ్యూలకు హాజరవ్వగా వారిలో 197 మంది ఎంపికయ్యారన్నారు. ఇంటర్న్‌షిప్ కాలంలో నెలకు రూ.12 వేలు స్టయిఫండ్ ఇస్తారన్నారు. ఉచిత భోజన సదుపాయం కల్పిస్తాంన్నారు. దీనిని విజయవంతంగా పూర్తి చేసిన వారికి అదే సంస్థలో గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రైనీగా నియమిస్తారని తెలిపారు. వారికి నెలకు రూ.21 వేల వరకూ వేతనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిజియు డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరావు, ఆయా విభాగాల అధిపతులు డాక్టర్ డి.రవికిషోర్, డాక్టర్ పి.వెంకట్రావు, డాక్టర్ వి.సుబ్రహ్మణ్యం, డాక్టర్ నిర్మలాదేవి, ట్రెనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ కె.వల్లీమాధవి తదితరులు పాల్గొన్నారు.


ఇంటర్న్‌షిప్‌నకు ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

3 లక్షల ఎకరాల్లో ప్రకృతి సాగు

ప్రజాశక్తి-గోకవరం

2029 నాటికి తూర్పుగోదావరి జిల్లాలో 3 లక్షల ఎకరాల్లో ప్రకృతి సాగు చేయడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని ఎపిసిఎన్‌ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ తాతారావు తెలిపారు. బుధవారం గోకవరంలో ప్రకృతి సేద్యంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటి వరకు జిల్లాలో 18 మండలాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం తీసుకుంటున్న ఆహారంలో రసాయనాలు వాడకాన్ని నిషేధించడమే తమ లక్ష్యమన్నారు. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు తమ సిబ్బంది క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. సార్వా సమయాల్లో ప్రకతి వ్యవసాయానికి రైతులు మొగ్గ చూపుతున్నారన్నారు. గోకవరం మండలంలోని వెదురుపాక, వీర్లంకపల్లి, తిరుమలాయపాలెం, గంగంపాలెం, ఠాకూర్ పాలెం గ్రామాల్లో ఆరోగ్య ఉపకమిటీలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ గ్రామాల్లో రైతులు అధిక శాతం ప్రకృతి సాగుకు మొగ్గు చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఆర్‌పి టి.లక్ష్మి, ఎన్‌ఎఫ్‌ఎ యోగిత, ఎన్‌ఎఫ్‌ఎం టి.దేవి, ఎంఎల్‌టి బసవన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నారాయణకు ఘనస్వాగతం

ప్రజాశక్తి - కోరుకొండ

జిల్లా పర్యటనకు వచ్చిన మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణకు మధురపూడి విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. మంత్రి నారాయణ హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో బుధవారం మధురపూడి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి వాసు, రాజానగరం ఎంఎల్‌ఎ బత్తుల బలరామకృష్ణ మంత్రికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన రోడ్డు మార్గంలో రాజమహేంద్రవరం బయలుదేరి వెళ్లారు.

నేడు ద్విచక్ర వాహనాలకు బహిరంగ వేలం

ప్రజాశక్తి - కోరుకొండ

కోరుకొండ ఎక్సైజ్ స్టేషన్‌లో ఆరు ద్విచక్ర వాహనాలకు గురువారం బహిరంగ వేలం నిర్వహిస్తామని కోరుకొండ ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ బాలాజీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం అసిస్టెంట్ కమిషనర్ సమక్షంలో ఈ వేలం జరగుతుందన్నారు. వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న ఆరు ద్విచక్ర వాహనాలకు వేలం ఉంటుందన్నారు. వేలంలో పాల్గొనే వారు ఆధార్ కార్డు తీసుకువచ్చి, రూ.5 వేలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు.

బాల్య వివాహాలు, లైంగిక వేధింపులపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

'బాల్యవివాహాలు, బాలికలపై లైంగిక వేధింపులు' అనే అంశంపై ఆర్ట్స్ కళాశాలలో బుధవారం అవగాహనా సదస్సు జరిగింది. ఆర్ట్స్ కళాశాల మహిళా సాధికారత విభాగం, జిల్లా మహిళా శిశు సంక్షేమ విభాగం సంయుక్తంగా ఆనం కళాక్షేత్రంలో దీన్ని నిర్వహించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి రాజ్‌కుమార్ ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, చట్టం ప్రకారం తీసుకునే చర్యలపై అవగాహన కల్పించారు. బాలికలు లైంగిక వేధింపులకు గురైతే 112 1098 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల మహిళా సాధికారత విభాగం కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.సురేఖ, బాలికల వసతి గృహ వార్డెన్ డాక్టర్ భవాని, టీం సభ్యులు, మహిళా శిశు సంక్షేమ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా తమ్మన్న దొర పుట్టినరోజు

ప్రజాశక్తి-గోకవరం

టిడిపి సీనియర్ నాయకులు, గోకవరం సొసైటీ మాజీ చైర్మన్ దాసరి తమ్మన్న దొర పుట్టినరోజును బుధవారం ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు ఆయన్ని భారీ గజ మాలలతో సత్కరించారు. భారీ కేకులను కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులతో పాటుగా దాసరి తమ్మన్న దొర ఒకేషనల్ కాలేజ్ విద్యార్థులు సుమారు 500 మంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తమ్మన్న దొర ప్రాంతాలకు, కులలమతాలకు, రాజకీయ పార్టీలకతీతంగా తనను ఆదరించి ఎంతో అభిమానంతో శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


తమ్మన్నదొరను గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

భూమి సమస్యలు పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి-గోకవరం

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని, భూమికి సంబంధించిన ఏదైనా సమస్యలు ఉంటే స్థానిక రెవెన్యూ సిబ్బంది ద్వారా 45 రోజుల్లో పరిష్కరిస్తారని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కెఆర్‌ఆర్‌సి.భాస్కర్‌రెడ్డి తెలిపారు. గోకవరంలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ నాగమల్లేశ్వరావు, తహశీల్దార్ ఎంవి.సాయి ప్రసాద్, రెవెన్యూ శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు, టిడిపి మండల కన్వీనర్ మంగరౌతు రామకష్ణ, సొసైటీ మాజీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి శ్రీహరిరాజు

ముగ్గురి హత్య కేసులో 12 మంది అరెస్ట్

ప్రజాశక్తి - సామర్లకోట

ఇంటి నిర్మాణ విషయంలో ఏర్పడిన వివాదంతో ముగ్గురు హత్యకు గురైన సంఘటనలో ముగ్గురు మహిళలు సహా 12 మందిని అరెస్ట్ చేసినట్టు పెద్దాపురం డిఎస్‌పి శ్రీహరి రాజు తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐలు ఎ.కృష్ణభగవాన్, అంకబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ నెల 15న వేట్లపాలెంలో బచ్చుల జకరయ్య వర్గీయులు చేసిన దాడిలో ముగ్గురు దారుణ హత్యకు గురయ్యారు. మరో ఏడుగురు చికిత్స పొందుతున్నట్టు చెప్పారు. కొంతకాలంగా వీరి మధ్య స్థలం విషయమై వివాదం జరుగుతుండగా, కార్దాల పండు కుటుంబంపై బచ్చుల జకరయ్య వర్గం ఆకస్మికంగా కత్తులు కర్రలతో దాడులు చేశారాన్నారు. మొత్తం 18 మంది దాడిలో పాల్గొన్నట్లు గుర్తించగా ముగ్గురు మహిళలు సహా 12 మందిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. అరెస్ట్ అయిన వారిలో బచ్చుల జకరయ్య, బచ్చుల మోషే, బచ్చుల బుల్లెప్పి, బచ్చుల దొరయ్య, బచ్చుల రాము, బచ్చుల గోపి , బచ్చుల గౌరయ్య, బచ్చుల రాజు, బచ్చుల సూర్యకాంతం, బచ్చుల భాగ్యవతి, ద్రోణం సత్యవేణి, కొత్తపల్లి చిన్నయ్యలను అరెస్ట్ చేసి వారి నుండి ఐదు కత్తులు మూడు కర్రలు ఒక ఆటో స్వాధీనం చేసుకున్నట్టు డిఎస్‌పి వివరించారు. పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టి మిగిలిన నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరుస్తామని తెలిపారు. ఎస్ఐ పివిఎస్ మూర్తి పాల్గొన్నారు.

డమ్మీ తుపాకీతో బెదిరించి దుకాణంలో ఆభరణాల చోరీ

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడలో పట్టపగలు ఒక దొంగ డమ్మీ తుపాకీతో హల్‌చల్ చేసి తనిష్క్ బంగారం షోరూమ్‌లోకి చొరబడి ఉద్యోగిని బెదిరించి ఆభరణాలు దోచుకెళ్లిన వైనం బుధవారం చోటు చేసుకుంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే స్పందించి ఏటివార వార్ఫ్ రోడ్డులోని అటవీశాఖ కార్యాలయం సమీపంలో నిందితుడిని వన్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి డమ్మీ తుపాకీతో పాటు బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.

800 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని కాండ్రకోటలో బుధవారం నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ అర్జున్ రావు తెలిపారు. ఆనూరు గ్రామంలో నిర్వహించిన దాడుల్లో ఒక వ్యక్తిని అరెస్టు చేసి 15 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరు పరిచామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిఐ చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్ట్

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేటలో యువతకు గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరు యువకులను అరెస్ట్ చేసినట్లు స్థానిక ఎస్ఐ రఘునాథరావు తెలిపారు. తమ సిబ్బంది తో జగ్గంపేటలో దాడులు చేయగా స్థానిక నెహ్రూ కాలనీకి చెందిన సునీల్, రామవరం గ్రామానికి చెందిన సుధీర్ వద్ద ఉనంచి 2.6 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని, ఇద్దరినీ అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశ పెట్టగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు. వారిని పెద్దాపురం సబ్ జైల్ కు తరలించినట్లు తెలిపారు.

14 కాసుల బంగారం, రూ.90 వేల నగదు అపహరణ

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని రామవరంలో 14 కాసుల బంగారం, రూ.90 వేల నగదు అపహరించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడు తెలిపిన ప్రకారం గ్రామానికి చెందిన బుజ్జిబాబు భార్యా పిల్లలతో జీవనోపాధి కోసం రాజమండ్రిలో నివాసం ఉంటున్నారు. బుజ్జి బాబు అత్త భీమవరపు సాయమ్మ ఆయన ఇంట్లో నివాసముంటోంది. ఈ నెల 14న ఇంటి దగ్గర్లోనే ఉంటున్న బంధువుల ఇంటికి ఆమె వెళ్ళింది. తెల్లారి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నాయని బుజ్జిబాబు తెలిపారు. సమాచారం తెలుసుకుని రాజమండ్రి నుంచి రామవరం గ్రామానికి వచ్చి చూసేసరికి ఆటక మీద డబ్బాలో పెట్టిన 14 కాసులు బంగారం, బీరువాలో పెట్టిన రూ.90 వేల నగదు చోరికి గురికావడంతో పోలీసులకు పిర్యాదు చేసామని చెప్పారు. దీంతో స్థానిక సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్, ఎస్ఐ రఘునాధరావు, పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి వచ్చి దర్యాప్తు చేపట్టారు.

పోలీస్ అధికారులకు డిజిపి అభినందన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అఖిల భారత పోలీస్ లాన్ టెన్నిస్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన రాష్ట్ర పోలీస్ అధికారులను డిజిపి ద్వారకా తిరుమలరావు అభినందించారు. బెంగళూరులో సిఐఎస్ఎఫ్ 25వ అఖిల భారత పోలీస్ లాన్ టెన్నిస్ పోటీలను ఐదు రోజులపాటు నిర్వహించింది. ఎనిమిది మంది సభ్యులతో కూడిన రాష్ట్ర పోలీస్ అధికారుల బృందం పోటీల్లో పాల్గొని ఓపెన్ సింగిల్స్, ఓపెన్ డబుల్స్, వెటరన్ డబుల్స్ విభాగాల్లో ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకం సాధించిన పోలీస్ అధికారుల బృందాన్ని డిజిపి అభినందించారు. వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, కేంద్ర సాయుధ బలగాలు మొత్తం 24 జట్లు పాల్గొన్నాయి. ఐజి కెవి మోహన్‌రావు నేతృత్వంలోని అధికారులతో కూడిన రాష్ట్ర బృందం క్రీడల్లో పాల్గొంది.

నేర పరిశోధన రంగంలో ఎబిసిడి అవార్డులు

నేర పరిశోధన రంగంలో కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధునాతన విధానాలను పాటించిన పోలీస్ అధికారులకు బుధవారం ఎ బి సి డి (అవార్డు ఫర్ బెస్ట్ ఇన్ క్రైమ్ డిటెక్షన్)లను డిజిపి ద్వారకా తిరుమలరావు అభినందించి వారిని సత్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా జులై-సెప్టెంబరు 2024 మూడో త్రైమాసికానికి ఉత్తమ ప్రతిభ కనబర్చి కేసులను వినూత్న పద్ధతుల ద్వారా పరిశీలించిన సిఐడి అడిషనల్ డిజిపి రవిశంకర్ అయ్యన్నార్ నాలుగు ఉత్తమ కేసులను ఛేదించిన నలుగురు పోలీస్ అధికారులను అవార్డులకు ఎంపిక చేశారు. అవార్డులకు ఎంపికైన వారిలో చిత్తూరు జిల్లా ఎస్‌పి విఎన్ మణికంఠ చందోలు, గుంతకల్లు రైల్వే పోలీస్ ఎస్‌పి రాహుల్‌మీనా, కర్నూలు జిల్లా ఎస్‌పి బిందు మాదవ్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ ఎస్‌పి బి కృష్ణారావు ఉన్నారు. ఎబిసిడి అవార్డుల ప్రదానంలో భాగంగా మొదటి స్థానం పొందిన కేసుకు రూ.లక్ష ప్రైజ్‌మనీ, రెండో స్థానం పొందిన కేసుకు రూ.60 వేలు, మూడో స్థానం పొందిన కేసుకు రూ.40 వేలు, కన్సోలేషన్ బహుమతులు పొందిన కేసులకు రూ.20 వేలు ప్రైజ్‌మనీ, ప్రశంసాపత్రాలు అందజేశారు. వీటితోపాటు ఈ నెల 14న జరిగిన నేషనల్ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేసిన కర్నూలు, విజయనగరం, కృష్ణా జిల్లాల ఎస్‌పిలకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

ప్రజాశక్తి-కాజులూరు

సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు డిమాండ్ చేశారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార సంఘాలు ఏర్పడ్డాయని, ప్రతి సహకార సంఘంలోనూ భూములు ఉన్న ప్రతి రైతూ సభ్యునిగా ఉండాలని వారి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందనే ఉద్దేశంతో సహకార సంఘాలు ఏర్పడ్డాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా నామినేషన్ పద్ధతిపై కార్యకర్తలను నియమించారన్నారు. నియమించిన త్రిసభ్య కమిటీ సభ్యులకు పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడంతో సహకార సంఘాల అభివృద్ధి కుంటు పడిందన్నారు. రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని నిశ్చయంతో ప్రభుత్వం సహకార సంఘాల వ్యవస్థ ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వాలు కార్యకర్తలకు పదవులు ఇవ్వాలనే ఉద్దేశంతో నామినేటెడ్ పదవులు ఇస్తోందన్నారు. రైతుల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సహకార సంఘాల ఎన్నికలను పోటీ పద్ధతిపై నిర్వహిస్తే రైతుల ఆర్థికాభివృద్ధికి అవకాశం ఉంటుందన్నారు.

కూటమి నేతలతో మంత్రి నారాయణ భేటీ

ప్రజాశక్తి - సామర్లకోట

అచ్చంపేటలోని పెద్దాపురం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప నివాసంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, పొంగూరు నారాయణ అధ్యక్షతన బుధవారం కూటమినేతలతో సమావేశం నిర్వహించారు. జిల్లా పరిధిలోని ఎంఎల్‌ఎలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు పలువురు ముఖ్య నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. సాగునీటి సంఘాల ఎన్నికలు, కోపరేటివ్ సొసైటీలకు ఛైర్మన్లు మెంబర్ల ఎంపికపై, జిల్లాలో పార్టీల పరిస్థితులపై నేతల మధ్య సమన్వయంపై చర్చించినట్లు సమాచారం. ప్రజా సమస్యల పరిష్కారంపై కూటమి నేతలకు మంత్రి నారాయణ దిశా నిర్దేశం చేశారు. ఎంఎల్‌ఎలు చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, వనమాడి కొండబాబు, వరుపుల సత్యప్రభ, పంతం నానాజీ, టిడిపి జిల్లా అధ్యక్షుడు నవీన్ కుమార్, కుడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి పాల్గొన్నారు.

ఏలేరు ఇరిగేషన్ ఆధునికీకరణకు రివైజ్డ్ డిపిఆర్

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నారాయణ

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

కొత్తగా ఎన్నికైన నీటి వినియోగదారుల సంఘాల సలహాలు, సూచనలతో ఏలేరు ఇరిగేషన్ వ్యవస్థ ఆధునీకరణకు రివైజ్డ్ డిపిఆర్ రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని జిల్లా సమీక్షా కమిటీ నిర్ణయించిందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో కాకినాడ జిల్లా సమీక్షా కమిటీ సమావేశం నారాయణ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా అభివృద్ధికి జరుగుతున్న కార్యక్రమాల ప్రగతి, చేపట్టవలసిన భవిష్యత్ ప్రణాళికలపై విస్తృతంగా చర్చించి నిర్ణయాలను తీసుకున్నారు. ఇందులో భాగంగా ఖరీఫ్ ధాన్యం సేకరణ, వ్యవసాయం, పురపాలన, పట్టణాభివద్ధి, మెప్మా, కాకినాడ స్మార్ట్ సిటీ కార్పొరేషన్, మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం, తాగునీటి సరఫరా, రోడ్లు, భవనాలు, ఇరిగేషన్ అంశాలపై ప్రజాప్రతినిధులు చర్చించారు. సమావేశంలో సూచించిన అంశాలు, నిర్ణయాలపై ప్రాధాన్యతలకు అనుగుణంగా సత్వర చర్యలు చేపట్టి, వచ్చే డిఆర్‌సి సమావేశం లోపు అన్నిటిపై చర్యలు పూర్తి చేయాలని నారాయణ అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన సమావేశంలో చర్చించిన అంశాలను మీడియా ప్రతినిధులకు ప్రెస్ మీట్‌లో



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నారాయణ

వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి, ఎంఎల్‌సిలు కర్రి పద్మశ్రీ, బొర్రా గోపి మూర్తి, ఎంఎల్‌ఎలు నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, వనమాడి వెంకటేశ్వరరావు, పంతం నానాజీ, వరుపుల సత్యప్రభ, యనమల దివ్య, పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ తోట సుధీర్, టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, కుడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి, ఎస్విఎస్ఎన్ వర్మ, మర్రెడ్డి శ్రీనివాస్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ మున్సిపల్ కమిషనర్ భావన, ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్.భావన పాల్గొన్నారు.

జీడిపిక్కల పరిశ్రమను కాపాడుకోవాలి

ప్రజాశక్తి-ఏలేశ్వరం

చిన్నింపేట జీడిపిక్కల పరిశ్రమను కార్మికులు ఐక్య పోరాటంతోనే పరిశ్రమను కాపాడుకోవాలని ఎపి బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కాకినాడ జిల్లా గౌరవాధ్యక్షుడు కరణం విశ్వనాథం పిలుపునిచ్చారు. జీడిపిక్కలు ఫ్యాక్టరీ కార్మికుల పోరాటం బుధవారానికి 33వ రోజు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన ధర్నా శిబిరానికి చేరుకుని మద్దతు తెలిపారు. యాజమాన్యం, ప్రభుత్వం కలిసి కార్మికులను నడిరోడ్డు మీద పడవేయడం సరికాదని వారన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి అనుమతులు లేకుండా మూసివేసిన పరిశ్రమను తెరిపించి 409 మంది ఉపాధి కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు యాజమాన్యం దిగి రాకపోతే కార్మికులు ఐక్యంగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. యాజమాన్యాలు ప్రభుత్వం ఇచ్చే రాయితీలు ఉపయోగించుకుని అర్థాంతరంగా మూసివేసి వెళ్లిపోతే కార్మికుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు, ఎ.వీరబాబు, కె.చక్రధర్, గోవిందు, ధర్మాజీ, కాంతారావు, వీరబాబు, ఎస్.జయలక్ష్మి, పాపారత్నం, అన్నపూర్ణ, వై.నాగమణి తదితరులు పాల్గొన్నారు.


క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఇన్‌స్టిట్యూట్ సిబ్బంది

ప్రియ ఇన్‌స్టిట్యూట్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి -కాకినాడ

శాంతినగర్ ప్రియ హోటల్ మేనేజ్మెంట్ ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్‌లో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంఠ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తాడి నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రియ హోటల్ మేనేజ్‌మెంట్ ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్‌ను స్థాపించి దిగ్విజయంగా పదేళ్ల పూర్తి చేసుకుని 11వ సంవత్సరంలో అడుగుపెట్టామన్నారు. స్థాపించిన సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం ఈ క్రిస్మస్ వేడుకలను సంక్రాంతి సంబరాలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ వేడుకల్లో ఛైర్మన్ తాడి పావని, రమేష్, అగస్త్య సుశీల్ మోహన్ కుమారి సత్యానందం, నవీన్, వేణు రవి పవన్ తేజ్ పాల్గొన్నారు.

సిపిఆర్‌పై అవగాహన, శిక్షణ

ప్రజాశక్తి -కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఐడిఎ ఆధ్వర్యంలో బుధవారం సిపిఆర్‌పై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్య సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యనిపుణులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ గుండెపోటు కారణంగా ఏటా దాదాపు 5.8 కోట్ల మంది మరణిస్తున్నారని తెలిపారు. గుండెపోటు సమయంలో, రోగికి ఆకస్మిక రక్త ప్రసరణ, శ్వాసను పునరుద్ధరించడానికి అత్యవసర ప్రక్రియ అయిన హృదయ శ్వాసకోశ పునరుజ్జీవనం (సిపిఆర్)పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. గుండె కొట్టుకోవడం స్తంభించినప్పుడు లేదా ఊపిరితిత్తులు శ్వాస తీసుకోలేని స్థితిలో ఉన్నప్పుడు వెంటనే ఆ చర్యల పునరుద్ధరణకు అత్యవసర ప్రక్రియ చేయాలన్నారు. గుండెపోటు సంభవించినప్పుడు ప్రాణాలను కాపాడటానికి ఇది చాలా కీలకమైన, ప్రాథమిక విధానం అన్నారు. సిపిఆర్ చేసే విధానాన్ని విద్యార్థులకు తెలిపి, వారితో సిపిఆర్ చేయించి శిక్షణ ఇచ్చారు. ఈ విధానం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గుండె వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలను, ఆహార పలవాటులను వివరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి అభినందించారు.

ఆదిత్యలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ప్రజాశక్తి -కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం పోలీసులు ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు తెలిపారు. ఎస్‌పి విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కళాశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆదిత్య స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ షాహిద్దీన్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను అనుసరించి వాహనాన్ని నడపాలన్నారు. మనం



సదస్సులో మాట్లాడుతున్న పోలీసు ఉన్నతాధికారి

చేసే పొరపాటు వల్ల మన కుటుంబంతోపాటు, ఇతరులు కూడా ఇబ్బంది పడే పరిస్థితి వస్తుందని, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. టూ టౌన్ ట్రాఫిక్ సిఐ డి.రామారావు మాట్లాడుతూ మానవుడు సంఘజీవి అని, సమాజంలో బతకడం నేర్చుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకోవడం సామాజిక బాధ్యత అని తెలిపారు. కొందరి జాగ్రత్త వల్ల పూడ్చలేని నష్టం జరుగుతుందన్నారు. వన్ టౌన్ ట్రాఫిక్ సిఐ ఎన్.రమేష్ మాట్లాడుతూ ట్రాఫిక్‌పై అవగాహన అనేది అభివృద్ధి చెందుతున్న దేశానికి సూచిక అన్నారు. సోషల్ మీడియాలో మోసాలు, హెల్మెట్ ఆవశ్యకత, ర్యాష్ డ్రైవింగ్ వల్ల అనర్థాలను వివరించి, విద్యార్థులకు సంబంధిత వీడియోల ద్వారా మరింత అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ వెంకటరత్నం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తేజేశ్వరరావు, పాల్గొన్నారు.

నిరాశ్రయ కేంద్రాలకు నిధుల కోసం మంత్రికి వినతి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

రాష్ట్రంలో ఉన్న 89 నిరాశ్రయ కేంద్రాలకు నిధులు అందించి ఆదుకోవాలని రాష్ట్ర నిరాశ్రయుల నిర్వహణ సంఘం తరపున మంత్రి నారాయణను కోరినట్లు స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు డాక్టర్ గుబ్బల రాంబాబు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంత్రి నారాయణను కలిసి వినతిపత్రం అందించామన్నారు. రాష్ట్రంలో 89 నిరాశ్రయ కేంద్రాలు 2016లో ప్రారంభించగా ప్రస్తుతం 59 షెల్టర్ నిధుల విడుదల కాక రెన్యువల్ చేయక స్వచ్ఛంద సంస్థలు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. 20 నిరాశ్రయ కేంద్రాలు మున్సిపాలిటీల జనరల్ ఫండ్‌తో నడుస్తున్నాయని తెలిపారు. దీనికి మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించి నిధులు విడుదలకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కులకర్ణి, కొండలరావు, హరి, ప్రసాద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

చిక్కాలలో రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోని చిక్కాల గ్రామంలో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహశీల్దార్ ఎం.మెరికమ్మ అధ్యక్షతన ఈ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా రైతులతో ఆమె మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సదస్సులో 12 అర్జీలు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొయ్య మణి, ఎంపిడిఒ రసపుత్ర శ్రీదేవి, డిటి శ్రీనివాస్, ఆర్ఐ ఎస్‌కె.కమల్ తదితరులు పాల్గొన్నారు.

KAKINADA MUNICIPAL CORPORATION
'e' PROCUREMENT NOTIFICATION

Roc No. 40930/2024/E2, **Dated: 16.12.2024**

Tenders invited through ap e procurement platform for 03 works with an estimated contract value of **Rs. 24,34,848/-** from the eligible contractors in the following manner.

Three Works for an amount of Rs. 24,34,848/-

Last date and time for downloading bid documents: Dt:21.12.2024 upto 02-00 PM
Last date and time for submission of bids: Dt: 21.12.2024 upto 02-30 PM
Tender Inviting Authority: **Commissioner, Municipal Corporation, Kakinada**
Mail: kkd mplcorp@yahoo.com, Call Centre **Phone: 0884-2357722**
Further details can be seen at 'e' procurement market place
@ www.apeprocurement.gov.in

Yours faithfully,
Sd/- Bhawna, I.A.S,
Commissioner,
Municipal Corporation,
Kakinada

CHANGE OF NAME

I, **NAVEENSRIHARI THOTAKURA** (New Name), S/o. Vishnumurty Thotakura, previously called **NAVEEN SRIHARI TOTAKURA** (Old Name), R/o. D.No.1-175/8-1, Santhoshi Nilayam, Madhura Nagar, Kovvada, Gangapalli Post, Kakinada Rural Mandal, Kakinada District, Andhra Pradesh, Pin 533006, now changed my name from **NAVEEN SRIHARI TOTAKURA** (Old Name) to **NAVEENSRIHARI THOTAKURA** (New Name). Today onwards use my New Name for all further transactions.

డాక్యుమెంట్ పడిపోయినది

అంబాజీపేట మండలం మొసలపల్లి కాపురస్తురాలు గుత్తుల ఆదిలక్ష్మి అలియాస్ పెద్దింశెట్టి ఆదిలక్ష్మి భర్త గుత్తుల వెంకటేశ్వరరావు కు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ పడిపోయినవి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తాళ్లరేవు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో **31.06.1993** లో రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్ నెంబర్ **2166** సర్వేనెంబర్ 101/2 గల 0.52 సెంట్ల భూమికి కరప మండలం జెడ్ బావారం పొలం పల్లం ఊడ్పు చేనుకు సంబంధించిన డాక్యుమెంటు **10-07-2024** వ తేదీన అంబాజీపేట నుండి మొసలపల్లి ఇంటికి వెళ్ళు చుండగా మార్గమధ్యమంలో పడిపోయినది.దొరికిన వారు ఈ క్రింది అడ్రసు అందజేయగలరు .

గుత్తుల ఆదిలక్ష్మి అలియాస్ పెద్దింశెట్టి ఆదిలక్ష్మి
భర్త గుత్తుల వెంకటేశ్వరరావు, బొక్కా వారిపాలెం
మొసలపల్లి గ్రామం, అంబాజీపేట మండలం
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 99485 51375

మహారాజశ్రీ 7వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
రాజమహేంద్రవరం
I.A.No.281/2022 in O.S.No.316/2019

Between:-
Kaki Anantha Lakshmi **..Petitioner/Plaintiff**
And
Kosuri Konda Lakshmi and Others
..Respondents/Defendants
04. Udipi (Kosuri) Mutchu Veni, W/o Dharma Rao, D/o Konda Apparao, Hindu, aged 30 years, Housewife, R/o Near Gate, Railway Gandhi Nagar, Anaparthi, East Godavari District
4th Respondent/Defendant

పై నంబరు పిటీషన్‌లో 4వ రెస్పాండెంటు /డిఫిండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావునా ది. **23-12-2024** సం॥రం తేదీ ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరుపై పిటిషన్ లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్ మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **దోకల శ్రీనివాసరావు**
18-12-2024 అడ్వకేట్,రాజమండ్రి

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
రాజమహేంద్రవరం
I.P.No.13/2022

Between:-
Gulimi Padmavathi **...Petitioner**
and
Tallpureddy Lakshmi and Others
...Respondents
R8 Korimilli Anitha, W/o. Ramakrishna, Hindu, aged 38 years, R/o.D.no.46-6-47, Jampeta Sivalayam Veedhi, Rajamahendravaram, E.G.Dist.
R12 DaibalaNeelima w/o.Syam, Hindu, aged 25 years, R/o.Dr.no.28-4-5, Pedda Veedhi, Jampeta, Rajamahendravaram.
8, 12, Respondents

పై నంబరు పిటీషన్‌లో 8,12 రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావునా ది. **23-12-2024** సం॥రం తేదీ ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరుపై పిటిషన్ లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్ మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **నామా సత్యనారాయణ**
18-12-2024 అడ్వకేట్,రాజమండ్రి

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
G.O.P. No.99/2024
(వెలగ పూర్ణశ్రీ ఆది వీరేంద్ర, వయస్సు 17 సం॥లు, వెలగ ఉషశ్రీ, వయస్సు 12 సం॥లు తరపున వేసిన గార్డియన్ & వార్డ్స్ అర్జీ వాజ్యములో)
Between:
వెలగ లక్ష్మీ మంగతాయారు ...పిటీషనర్
మరియు
Nil ...రెస్పాండెంట్

నోటీసు

పై నెంబరు వాజ్యములో పిటీషనరు తన పిల్లలైన వెలగ పూర్ణశ్రీ ఆది వీరేంద్ర, వయస్సు 17 సం॥లు, వెలగ ఉషశ్రీ, వయస్సు 12 సం॥లు తరపున వేసిన గార్డియన్ & వార్డ్స్ ఆక్ట్ క్రింద ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని తన పిల్లల పోషణ మరియు శ్రేయస్సు కొరకు క్రయము చేయుటకు అనుమతి కోరుతూ పిటిషను దాఖలు చేసియున్నారు. శ్రీ కోర్టువారు ఈ పేపరు ద్వారా సదరు విషయమై పబ్లిక్ నోటీసు అమలుకు ఆర్డరు వేసినారు. కావున ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల ది.30-12-2024 తారీఖున ఉదయం గం॥ 10.30 నిముషములకు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క వాదనను తెలుపుకోవలసినది. లేనియెడల మీకు పరోక్షమున తీర్మానము చేయబడును అని తెలియజేయడమైనది.

షెడ్యూలు: కాకినాడ జిల్లా, (పూర్వం తూ॥గో॥ జిల్లా), కరప మండలం, తాళ్ళరేవు సబ్ రిజిస్ట్రారు, పెద్దాపురప్పాడు గ్రామ పంచాయితీ ఏరియా, పెద్దాపురప్పాడు గ్రామం, జిరాయితీ పల్లం, సర్వే నెం.307/1 పూరా య.2.99 సెంట్లు తూర్పువైపు య.0.90 సెంట్లుకు సరిసమానమైన 0.364 హెక్టార్లు భూమికి హద్దులు:
తూర్పు: తుమ్మలంపల్లి వెంకటరమనమ్మ గారి సర్వే నెం.307/6లో భూమి, **పడమర:** వెలగ రాజరాజేశ్వర రావు గారి య.0.70 సెంట్లు భూమి మరియు మట్ట సూర్య మాధురి గారి య.0.90 సెంట్లు భూమి,
ఉత్తరం: తుమ్మలంపల్లి వెంకటరమనమ్మ మరియు చందా అప్పారావు గార్ల భూమి (పెదకాసెట్టి),
దక్షిణం: తుమ్మలపల్లి వెంకటరమనమ్మ మరియు మట్ట సూర్య మాధురి గార్ల సర్వే నెం.307/2లో భూమి. ఈ హద్దుల మధ్య య.0.90 సెంట్లు భూమి సర్వ యీజిమెంటు హక్కులతో సహా.

T.M.K. శర్మ, అడ్వకేట్
కొత్తపేట-533223, సెల్: 9849564708
భమిడిపాటి వెంకటరామ శర్మ
అడ్వకేట్, కాకినాడ, సెల్: 9246589838

రెవెన్యూ సదస్సును పరిశీలించిన కలెక్టర్

రాజమహేంద్రవరం రూరల్ : హుకుంపేటలో జరిగిన రెవెన్యూ సదస్సును కలెక్టర్ ప్రశాంతి బుధవారం పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రెవెన్యూ సదస్సులను ఉదయం నుంచి సాయంత్రం వరకూ నిర్వహించి భూ సమస్యపై అర్జీలు స్వీకరించాలన్నారు. శాశ్వత పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూ సదస్సులను గ్రామ స్థాయిలో నిర్వహిస్తుందన్నారు. రెవెన్యు సదస్సు సమయంలో రికార్డుల పరిశీలనకు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.జయసూర్యకుమార్, రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పరిస్థితులపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - తాళ్లపూడి

గ్రామాల్లో నెలకొన్న పరిస్థితులపై అవగాహన చాలా అవసరమని మహిళా పోలీసులుకు ఎస్ఐ టి.రామకృష్ణ సూచించారు. తాళ్లపూడి పోలీస్ స్టేషన్‌లో బుధవారం సాయంత్రం సచివాలయ మహిళా పోలీసులతో ఆయన సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ పండుగల సీజన్, న్యూ ఇయర్ సందర్భంగా మహిళా పోలీసులంతా తరచూ గ్రామాల్లో పర్యవేక్షణ చేయాలన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జూదాలు నిర్వహిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు.

మహారాజశ్రీ పెద్దాపురం ఎడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్.నెం.109/2016 ఇన్ ఐ.ఎ.నెం.379/2023

బిట్వీన్:-
గద్దే వరలక్ష్మి **...వాది**
మరియు
చావా లక్ష్మి(డైడ్) వగైరా **...ప్రతివాది**
ఆర్-5 నల్లూరి ధనలక్ష్మి, భర్త, తెలీదు,వ.43సం॥లు, గోలివారి వీధి, పెద్దాపురం.
ఆర్-10 పాలచర్ల శ్రీనివాస్, భర్త.లేటు సత్యనారాయణ, వ.25సం॥లు, డోర్.నెం.1-139, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.
ఆర్-11 పాలచర్ల జగదీష్‌కుమార్, తండ్రి,లేటు సత్యనారాయణ, వ.23 సం॥లు, డోర్.నెం.1-139, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో మొదటి ప్రతివాది చినిపోయిన కారణంగా వారసులుగా మిమ్ములను చేర్పించమని కోరుతూ వాది పిటీషను దాఖలు చేయగా 490 రోజులు Delay Condone చేయుటకు సదరు పిటీషనులో కోర్టు వారు మీకు ఎన్నిసార్లు మీకు నోటీసులు పంపినా మీరు తీసుకొనక, కాలయాపన చేస్తున్నందున మీకు సదరు పిటీషనుపై నోటీసు శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. సదరు పిటీషనుపై మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్నా స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని ది.**31-12-2024**వ తేదీన **గం.10.30ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున పిటిషన్ కోర్టు వారు తీర్మానించుదురని తెలియజేయడమైనది.

సి. హెచ్.కనకదుర్గారావు,అడ్వకేట్
సి. హెచ్.చంద్రశేఖర్,అడ్వకేట్
డోర్.నెం.16-10ద-16,కబాడి వీధి,
పెద్దాపురం-533 437, కాకినాడ జిల్లా

మహారాజశ్రీ పెద్దాపురం ఎడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్.నెం.109/2016 ఇన్ ఐ.ఎ.నెం.380/2023

బిట్వీన్:-
గద్దే వరలక్ష్మి **...వాది**
మరియు
చావా లక్ష్మి(డైడ్) వగైరా **...ప్రతివాది**
ఆర్-5 నల్లూరి ధనలక్ష్మి, భర్త, తెలీదు,వ.43సం॥లు, గోలివారి వీధి, పెద్దాపురం.
ఆర్-10 పాలచర్ల శ్రీనివాస్, భర్త.లేటు సత్యనారాయణ, వ.25సం॥లు, డోర్.నెం.1-139, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.
ఆర్-11 పాలచర్ల జగదీష్‌కుమార్, తండ్రి,లేటు సత్యనారాయణ, వ.23 సం॥లు, డోర్.నెం.1-139, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో మొదటి ప్రతివాది చినిపోయిన కారణంగా వారసులుగా మిమ్ములను చేర్పించమని కోరుతూ వాది పిటీషను దాఖలు చేయగా Abatemet ని setasid చేయుటకు గాను సదరు పిటీషనులో కోర్టు వారు మీకు ఎన్నిసార్లు మీకు నోటీసులు పంపినా మీరు తీసుకొనక, కాలయాపన చేస్తున్నందున మీకు సదరు పిటీషనుపై నోటీసు శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. సదరు పిటీషనుపై మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్నా స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని ది.**31-12-2024**వ తేదీన **గం.10.30ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున పిటిషన్ కోర్టు వారు తీర్మానించుదురని తెలియజేయడమైనది.

సి. హెచ్.కనకదుర్గారావు,అడ్వకేట్
సి. హెచ్.చంద్రశేఖర్,అడ్వకేట్
డోర్.నెం.16-10ద-16,కబాడి వీధి,
పెద్దాపురం-533 437, కాకినాడ జిల్లా

మహారాజశ్రీ పెద్దాపురం ఎడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్.నెం.109/2016 ఇన్ ఐ.ఎ.నెం.381/2023

బిట్వీన్:-
గద్దే వరలక్ష్మి **...వాది**
మరియు
చావా లక్ష్మి(డైడ్) వగైరా **...ప్రతివాది**
ఆర్-5 నల్లూరి ధనలక్ష్మి, భర్త, తెలీదు,వ.43సం॥లు, గోలివారి వీధి, పెద్దాపురం.
ఆర్-10 పాలచర్ల శ్రీనివాస్, భర్త.లేటు సత్యనారాయణ, వ.25సం॥లు, డోర్.నెం.1-139, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.
ఆర్-11 పాలచర్ల జగదీష్‌కుమార్, తండ్రి,లేటు సత్యనారాయణ, వ.23 సం॥లు, డోర్.నెం.1-139, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో మొదటి ప్రతివాది చినిపోయిన కారణంగా వారసులుగా మిమ్ములను చేర్పించమని కోరుతూ వాది పిటీషను దాఖలు చేయగా సదరు పిటీషనులో కోర్టు వారు మీకు ఎన్నిసార్లు మీకు నోటీసులు పంపినా మీరు తీసుకొనక, కాలయాపన చేస్తున్నందున మీకు సదరు పిటీషనుపై నోటీసు శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. సదరు పిటీషనుపై మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్నా స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని ది.**31-12-2024**వ తేదీన **గం.10.30ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున పిటిషన్ కోర్టు వారు తీర్మానించుదురని తెలియజేయడమైనది.

సి. హెచ్.కనకదుర్గారావు,అడ్వకేట్
సి. హెచ్.చంద్రశేఖర్,అడ్వకేట్
డోర్.నెం.16-10ద-16,కబాడి వీధి,
పెద్దాపురం-533 437, కాకినాడ జిల్లా